The First Telugu Bi-weekly in Andhra Desa The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

హైదరాబాదు, (దక్కన్.)

సం॥ చందా రూ ౭-౦-౦ అర్ధ ,, ,, ౩-౧౨-౦ విడి ప్రతిక ౦-౧-౬	**GOLKONDA PATRIKA** HYDERABAD, (Dn.) SATURDAY 27-5-33	ఒకవారము తరువాత ప్రాతప్రతికకోరిన యెడల [illegible]

102672

సంపుటము ౮ } శా.శ.౧౮౫౫ శ్రీముఖనామసం॥ జ్యేష్ఠ శు॥౩ శనివారము ౨౨-౮=౧౩౪౨ ఫ॥ { సంచిక ౭

సంతోషం సగం బలం

—

౧౯

లక్ష్మయ్య కొత్తగా పనిలో ప్రవేశించి సంపాదన ప్రారంభించెను. మొదటి నెలజీతము తెచ్చి తండ్రికిచ్చెను. తెచ్చినప్పుడు తండ్రి [illegible]

లక్ష్మయ్యా! ఇదేమి? [illegible] తెచ్చినావు. అని [illegible]గెను.

[illegible] నేను చాలా [illegible] అని [illegible]

ఒరే, ఇకొప్పు [illegible]

[illegible]

[illegible] తండ్రి [illegible] అప్పయ్యా! [illegible] అని [illegible]

౨౦

కోనయ్య పనిచేయు [illegible] ఒక [illegible] అక్కడ [illegible]

ఆకలి [illegible] కోనయ్య.

ఓహో! [illegible] అని [illegible]

అయ్యా! [illegible] అని కోనయ్య [illegible]

౨౧

"నేను హైదరాబాదు వచ్చినప్పుడు నా జేబులో ఒక రూపాయి మాత్రమే వుండెను. [illegible] ప్రారంభించితిని."

"[illegible]"

"[illegible]"

౨౨

గవరమ్మ [illegible] అని [illegible] లేదు.

గవరయ్య [illegible]

[illegible]

మాతులు: [illegible] కావలెనా అని యడిగితే [illegible] కావలెనని యున్నారు.

తల్లి: అవునే. [illegible] తెలుసును.

[illegible]

[illegible] కొన్నది.

[illegible] ఇట్లనెను.

[illegible]

[illegible]

„ఏకాంతవాసం [illegible]" అని [illegible]

„అవును. ఒక్కొకప్పుడు కష్టంగానే వుంటుంది" అ[illegible] పలికెను.

„ఒక [illegible] వుంటుంది?"

„[illegible]"

„[illegible] ఎంత యానందమును?"

„[illegible]"

[illegible]

„[illegible]"

[illegible]

[illegible]

౩౦

ఒక [illegible] ఇట్లనెను —

„[illegible]"

„[illegible]"

„[illegible]"

మహాత్ముని ఉపవాస దీక్ష

మిత్రానుచరవర్గముయొక్క అభిప్రాయములు ఎట్టివి

హరిజన పత్రికలో మహదేవ దేశాయిగారి వ్యాసము

హరిజనోద్యమ కార్యములు అను శీర్షిక క్రింద వ్రాయుచు మహాత్ముడు ప్రారంభించిన ఉపవాసదీక్ష గూర్చి మహదేవ దేశాయిగారు ఈక్రింది వ్యాసము వ్రాయుచున్నారు. ఇది ప్రశ్నోత్తర రూపమున నున్నది.

ప్రశ్న:—కొంతవరకు సాంఘికము, కొంతవరకు మతసంబంధము నగు ఉద్యమమునందు ఈ ఉపవాస మెట్లు నూతనదశను ప్రారంభించుచున్నదని గతవారము మీరు చెప్పియుంటిరి. దీని విషయమై సవిస్తరముగా తెల్పగలరా?

ప్రత్యుత్తరము:—అట్లుతే తెల్పుదును

ఈ విషయములో గాంధి మహాత్ముడు పత్రికా విలేఖరితో పలికిన కొలదిమాటలను యిక్కడ నుల్లేఖించిన జాలును. ఈ ప్రశ్నకు ప్రత్యుత్తరముగా హెచ్చుగా యేమియు వ్రాయ నవసరములేదు. మహాత్ముడిట్లు తెలిపియుండెను.

„నాయుద్దేశ్యమున, భగవంతుడెరుగు, సత్యమునకు ఆయన జరుగవలసిన దానికంటె చాల ఆలస్యముగా ఈ ఉపవాసమును పంపెనని నాకు తోచుచున్నది. భగవంతుడు ఏది పది సరియో కాదో యని విచారించుటకు వీలులేదు. కావున అనుల్లంఘనీయములగు ఆయన ఉత్తరువులను నేను శిరసావహించితిని. ఎర్రవాడా ప్యాక్టు చేసికొనబడిన తరువాత హరిజనోద్యమము ప్రారంభింపబడిన సమయమున ఈ యుపవాసము జరిగియుండ వలసినదని నా యుద్దేశ్యము కాని యట్లు జరుగలేదు. ఇప్పుడు జరుగుచున్నది. ఈ ఉపవాసము హరిజనోద్యమాభివృద్ధికై చేకొనబడినదనుట నిస్సందేహము. పాప ప్రాయశ్చిత్తము చేకొనబడినదనుట గూడ సత్యమే. జరుగవలసిన దానికంటె ఆలస్యముగా జరుగుచున్నది, గనుక నా పరిహారార్థమిది చేకొనబడినది. ఇది సంకల్పము చేయబడిన తరువాత నాయందు జరిగిన తర్కమని గ్రహింపవలెను. భగవదాదేశము వచ్చునప్పుడు వైవిధ్యముగా నేను వితర్కించుకొనలేను. ఆదేశమును మారుమాటాడక శిరసావహించితిని. దాచేసినది సుఖముపైకి పొంగుటవలన నగుచేమో యని మీరడుగవచ్చును. సుఖముపైకి పొంగుటవలన నే నెన్నటికిని ఈ ఉపవాసమును సంకల్పించుకొనలేను. పాప ప్రాయశ్చిత్తమని సంకల్పింపబడెను. హరిజనోద్యమమునందు పాల్గొనుచున్న వారిలో కొందరు పాపకార్యముల నొనర్చుట వలన నేను ఈ ఉపవాసమును ప్రారంభించితినని తలతురేమో, అది యు నిజముకాదు. ఈ పాపకార్యములు నాకు తెలిసినవారము, లేకున్న నేను చెప్పగలను. ఈ పనులకు ఉపవాస మనవసరము లేదని అప్పుడు నేను తలచియుంటిని. హరిజనోద్యమ ప్రచారకు లెక్కలేక చేయు అకార్యములకై నేను ఉపవసించుచుండరాదని నేను తలచితిని. ఇంతెందుకు నొప్పి ఉద్యమములో యెందరుచేయు అకార్యములకైన ఉపవసింపవలెను. కావున ఈ అకార్యములు నా ఉపవాసమునకు కారణముకాదు. నాకు తెలియకుండా పది ఉపవాసమునకు తోడ్పడియుండవచ్చును. ఈ యత్నమునకు యిది కారణము, అది కారణము అని వ్రేలుపెట్టి చూపించగల దేదియులేదు. హరిజనోద్యమమును ప్రారంభించుచు నేను ఈ ఉపవాసదీక్షను బూనియుండవలసినది. అప్పుడు ప్రాణకపోవుటచేత ఉద్యమాభివృద్ధికై యిప్పుడు పూనుచున్నాను. ఎప్పుడో జరిగియుండవలసిన దగుటచే నన్నను, మిత్రులను, పవిత్రులనుగా జేయుటకు యిది యుద్దే[illegible] డుచున్నది”

ఈ ప్రకటనము గావింపబడిననాడు మహాత్ముడు వర్ధాలో [illegible] గంటలకుండి సాయంత్రం [illegible] ను [illegible] ఒకరితో మాట్లాడుచు [illegible] తరువాత ఆయన బాలవడిగా [illegible] యుక్తి [illegible] చి [illegible] విషయములను [illegible] చుండి యున్నది

రాజగోపాలాచారిగారితో చర్చ

ప్రశ్న:—సర్దారు వైఖరి [illegible] తెలి [illegible] గారి యభిప్రాయమేమి తలచిరో తెలిపెదరా? [illegible] మనకు [illegible] మనవలెను

ఉత్తరము:—శ్రీ రాజగోపాలాచారిగారిని మహాత్ముడు ప్రాణమిత్రుడై యెక్కడిగా ఎంచున మహాత్ముని పట్ల కల్పముకు మాన్పవలెనని ఆచారిగారే చాల తీవ్రముగా ప్రయత్నించిరి. వారి సంభాషణము విచ్చట తెలుపవలెనని మీ రుకోరరుగదా, అట్లుచేయుట చాల సాహసమగును.

ప్రశ్న:—పత్రికలలో ఈ విషయమై అనేక విధములుగా ప్రచురింపబడినది వాస్తవమును మీరు తెలుపగలరని కోరెదను.

ఉత్తరము:—మహాత్మునకును శ్రీయుత రాజగోపాలాచారిగారికిని జరిగిన సంభాషణము చాల పవిత్రమైనది. ఇక్కడ ప్రకటనకు తగినదిగాదు. ప్రకటింప దలచినను అదినాకు సాధ్యమగునదిగూడ కాదు. రాజగోపాలాచారిగారి స్వబుద్ధికిని గురుభక్తికిని కలిగిన సంఘర్షణమును చూచుట చాల కష్టముగా నుండెను. రాజగోపాలాచారిగారు మహాత్ముని భక్తులలో నగ్రేసరుడు. ఆయనబుద్ధి కుశలత, సేవలను విఖ్యాతులనుగా చేసినది. ఆయన గ్రహస్థోపమగూడ శ్లాఘనీయమే. కావున మహాత్ముడు ఉపవాసమును సంకల్పించినప్పుడు అది యెంతమాత్రమును మంచిపద్ధతి కాదని రాజగోపాలాచారిగారు, తలచుట మా కొందరికి చాల మనస్తాపము కలుగజేసెను. ప్రేమ వలననే ఉపవాసము మానవలెనని ఆచారిగారు చెప్పిరి. నిష్కల్మషమగు భక్తిభావము వలననే యిద్దరికిని కొంత మనస్తాపము కలిగినను అది తొలగుటకు అవకాశ మేర్పడెను. రాజగోపాలాచారిగారి సందేహములు తొలగినవనిగాని, మహాత్ముని విశ్వాసమే ఆచారిగారికి యున్నదనిగాని చెప్పజాలము. వినోబవలన తానుయిట్టి పద్ధతి నవలంబించుచున్నానని మనస్సులో ఆచారిగారు తలచుచున్నట్లు గాంధిగారికి తెలియును. ఆచారిగారికిట్టి యుక్తి ప్రోయుచున్నట్లు నాకుగూడ తోచినది. ఆచారిగారి మేధాశక్తికి నేను అనేకపర్యాయములు విభ్రాంతి నొందితిని. కాని ఈ సమయమున నది విఫలమయ్యెను. ఉపవాసము బలవంత పెట్టుటకనియు, ఉపవాసము ప్రోత్సహించిన పరాత్పరుడే దానిని సమాప్తి చేయునను విశ్వాసము ఆచారికి నిరాహారపడినదనియు ఆయన వాదించెను. ఉపవాసమైన తరువాత మీరు నన్ను సమర్థింపగలరు. నా విశ్వాసములను పరిశీలించుటకు మీరు ప్రయత్నింపరాదు అని గాంధిమహాత్ముడు ఆచారిగారికి స్పష్టముగా చెప్పె. భగవంతుని యందు విశ్వాసము కలిగి దృఢముగా సంపూర్ణశక్తితో పనులు చేయువాడు స్వర్గ రాజ్యమును చూరగొనునని యొక మహాశయుడు తెలిపిన భావములను ఆచార్యులవారు మననము చేయుచుండిరని ఈ సందర్భమున నేను చెప్పవలసి యున్నది.

వైద్య పరీక్ష విషయమై అభిప్రాయ భేదము

మనలో ఉత్తమోత్తములగు వారుగూడ యెట్టి ప్రమాదములు గావింతురో తెలుపుట కొకవిషయమును యిచ్చట తెలుపుదును. ఉపవాసమునకు పూర్వము మహాత్మునికి వైద్యపరీక్ష చేయించవలెనని ఆచారిగారనిరి. శ్రీయుత శంకర్‌లాల్ బ్యాంకరుగారును విచారించుచుండగా, వైద్యపరీక్షకే నేనంగీకరింప జాలను, అంగీకరించినచో నా విశ్వాసమునకు నష్టము సంభవించును, అని మహాత్ముడు చెప్పెను అప్పుడు ఆచారిగారట్లనిరి. మీరంగీకరించుచున్న చేయుటలేదు. మీరు చేసినదేదియు పొరపాటు గాదని తలచుచున్నారు. ఈమాటలు మహాత్మునికి కోపము కలిగించెను. ఆగ్రహముతో ఆయన యిట్లనెను. నా విశ్వాసములను పరిశీలింప జాలరా? ఉపవాసమును నేను సమాప్తము చేయగలనని నమ్మకము నాకు గలదు. మిత్రులను మీరు నా విశ్వాసము లను పరిశీలింపరాదు. ఉపవాసము ప్రారంభించక పూర్వము వైద్యులు పరీక్షించుటకు నేనెన్నడును అంగీకరింపను.' మహాత్మునికి కోపము కల్గించినందులకు రాజాజీయును యిద్దరు మిత్రులు మిక్కిలి చింతించిరి. సాయంత్రము మహాత్ముడు మాటలాడుచుండగా తాను చేసిన పొరపాటును మహాత్ముడు తెలిపెను. ఇద్దరు ప్రియమిత్రులకు అపచారము గావించితిగదా యని ఆయన యనుకొనెను. మిమ్ము మెన్నో పొరపాటుల గావించుచుందురు ప్రాయశ్చిత్తమునకై నేనుపవాసము సంకల్పించుకొని నా ప్రియమిత్రులగు మీపై కోపముతో ప్రవర్తించినాను. నాయీ పాపము చేయుదురు.”

మరుసటిరోజు ప్రయాణము ఆయన రాజగోపాలాచారిగారికి ఈ క్రిందిలేఖ వ్రాసిరి:

ప్రియమిత్రమా, ప్రాణముకంటె నీవు నాకు ప్రియమైనవాడవు. నిన్న నిన్నును, శంకర్‌లాలును కష్టము కలుగజేసితిని. 'క్షమింపుము' అని యిప్పుడు అనుటలో ప్రయోజనములేదు. అడుగకముందే మీరు నన్ను క్షమించితిరి. నేను మంచిబుద్ధితో నిరాకరించితినని యిప్పుడు చేయనంగీకరింతును. వైద్యపరీక్షకు నేనిప్పుడంగీకరింతును. ప్రభుత్వము నాకంగీకరించుచో యెవ్వరుబట్టిన నప్పుడు ఏ డాక్టరు చేతనైనను పరీక్ష చేయించవచ్చును. పరీక్షలో తేలిన సారాంశములను ప్రకటించవచ్చును. దానిని రాజకీయ ప్రయోగములకు వెలుపరచుటయు కలదు, వైద్యపరీక్షలో తెలియబడినను ఉపవాసము నిలుపననిగూడ స్పష్టముగా చెప్పుదును.

ఈమాట కలిసికొని నప్పుడు సవిస్తరముగా మాటలాడుదము. నిన్న నా యంతరాత్మలో కలిగిన అపవిత్ర భావమును పోగొట్టుకొనుటకు ఈ లేఖను వ్రాసితిని. మీరును శంకర్‌లాల్ గారికిని ప్రేమ పూర్వకమైన అభినందనములు.

మరుసటిరోజున శ్రీయుత రాజగోపాలాచారిగారు నవ్వుమ వచ్చి క్షమాపణ కోరవలసిన యవసరము లేదనియు తామే ఆయనకు (గాంధిగారికి) కోపము కలిగించితిమనియు చెప్పెను. వైద్య పరీక్ష చేయించ నక్కరలేదని తాము నిశ్చయించితిమని గూడ ఆయన చెప్పెను.

మనలో మత పెద్దలుగూడ ప్రమాదములకు గురియగుదురని తెలుపుటకును తమ కుటుంబికి మాత్రమే కాక్షను పట్టించలేకపోయినను విశేషము లెంత త్వరగా తొలగునో తెల్పుటకును ఈ విషయము యిచ్చట ప్రస్తావించితిని.

ఈ యుదంతము మిత్రులను ఆసరా కంటె సన్నిహితులనుగా చేసినది. నిష్కల్మషముగా నిర్మల దేహముగా నొసంగ [illegible] సంతోషముతో కపటముతో [illegible] గూడ తెలుపగలను.

(సశేషము)

ఆంధ్ర పత్రిక—

జాయింటు కమిటీ నాటకము

[illegible]

[illegible] కేంద్ర ప్రభుత్వమును గూర్చి స్టేట్మెంటును శ్రీ [illegible] పురుషోత్తమ దాసు ఠాకూర్దాసుగారు ప్రారంభించిరి [illegible] బ్రిటిషిండియా ప్రతినిధులు [illegible] కేంద్ర శాసన సభయొక్క చట్టమును అధికారములను గూర్చి బ్రిటిషు ప్రభుత్వము వేయు ప్రశ్నలకు [illegible] సమాధానమీయ [illegible] వివిధ సంఘముల ప్రాతినిధ్య విషయమున [illegible] శాస్త్రీ గారు [illegible] ప్రశ్నలకు జవాబిచ్చి [illegible] ౨౨ వ తేదివాడు [illegible] అభిప్రాయముల [illegible] సంస్థాన ప్రతినిధుల అభిప్రాయములు [illegible]

సామ్యము కై స్త్రీల ప్రార్థనలు

[illegible] భారతీయ స్త్రీలకు [illegible] సామ్యమిచ్చుటకై బ్రిటిషు యిండియాలో [illegible] జాయింటు సెలెక్టు కమిటీచే ఆహ్వానింపబడినారు. [illegible] విన్నపము [illegible]

[illegible] రాజధానిలోని వివిధ స్త్రీ సంఘములందరి [illegible] విన్నపమొకటి జాయింటు సెలెక్టు కమిటీవారికి పంపబడినది. పురుషులతో సమానమైన పౌరత్వపు హక్కులను [illegible] స్త్రీలకు [illegible] ఉన్నవని [illegible] రాజ్యాంగపట్టమందు [illegible] విన్నపములో నున్నదట.

కేంద్రశాసన సభయందు [illegible] విన్నపముకై [illegible] సభ్యులు [illegible] ఆహ్వానింపబడిరి [illegible] ఆహ్వానమును ఒప్పుకొని పోయినారు.

[illegible] జాయింటు సెలెక్టు కమిటీ [illegible]

[illegible] జాయింటు కమిటీ [illegible]

[illegible]

[illegible] అభిప్రాయములు

[illegible] బ్రిటిషిండియా ప్రతినిధు [illegible] అపజయమే [illegible] లేదనియు చెప్పిరి.

సంస్థాన ప్రతినిధులలో [illegible] సంస్థాన ప్రధాన మంత్రిగారు [illegible] చెప్పిరి.

సర్ పురుషోత్తమ దాస్ ఠాకూర్దాసు, సర్ [illegible] సర్ అక్బర్ హైదరీగారు [illegible] ఇంగ్లండులో [illegible] హైదరీగారు [illegible] హైదరాబాదు ప్రతినిధు [illegible] చేయగలము. [illegible] కొన్ని మార్పులు [illegible] హైదరాబాదు ఒప్పుకొనును." [illegible] మాటయు చెప్పవలయుకొనలేదు.

గవర్నర్ల ఆశలు

[illegible] గవర్నర్లు తెల్లకాగితమందు సూచింపబడినటువంటి అధికారము [illegible] అవసరము లని [illegible] అవసరములగును, అప్పుడు [illegible] వాదించుచున్నారు. [illegible] ప్రభుత్వమువారు ఈ అభిప్రాయము [illegible]

బ్రిటిషిండియా ప్రతినిధుల సభ

జాయింటు సెలెక్టు కమిటీతో పనిచేయుటకై పోయియున్న బ్రిటిషిండియా ప్రతినిధులు [illegible] తేది సభ చేసిరి. [illegible] తేదినాటి కమిటీ సమావేశమందు అంబేడ్కరు, [illegible] గౌరు [illegible] అహ్మద్ ఖాను, వి. వి. శాస్త్రీగారు మాట్లాడి [illegible] ఒకే [illegible] అభిప్రాయములు సభలో చర్చింపబడెను.

[illegible] ఇండియా [illegible] కలియుటకు [illegible] ఇండియా నుండి [illegible] కమిటీవారి అభిప్రాయము.

భగవాన్ లాల్ నారాయణ్ జీ అత్తరు వ్యాపారము

[illegible] హైదరాబాదు

మావద్ద [illegible] అగరుబత్తీలు [illegible] అమ్మబడును.

విప్లవ కారకుల సాహసములు

ప్రస్తుతము బ్రిటిషు యిండియాలో [illegible] ముఖ్యముగా గోచరించు విషయములు విప్లవకారకుల [illegible] కృత్యములు. ఇప్పుడు [illegible] విప్లవకారకుల శక్తి [illegible] పోలీసుల [illegible] విప్లవకారకుల అరెస్టులు [illegible] విప్లవకారకులు మరియు [illegible] ఆయుధ పరికరములతో [illegible] భారతదేశ స్వాతంత్ర్యము [illegible] ఇంగ్లండులో [illegible] ఇండియాలో విప్లవకారుల [illegible] విప్లవకారకులకు [illegible] బెంగాలు రాష్ట్రము [illegible] విప్లవకారుల [illegible] సాహసములలో [illegible]

సైనికులపై కాల్పులు

[illegible] పోలీసులును సైనికులును [illegible] విప్లవకారకులు [illegible] పోలీసులు [illegible] స్త్రీ [illegible] అరెస్టు చేయబడి [illegible]

[illegible] స్త్రీ [illegible] అరెస్టు చేయబడెను. [illegible]

లో జమానతుమీద [illegible] తప్పించుకొని పోయెను. [illegible] ఆయుధముల [illegible] అరెస్టు చేయబడిన [illegible] తప్పించుకొని పారిపోయెను.

అరెస్టుచేయబడిన [illegible] పోలీసు [illegible] ఆతని అరెస్టు [illegible] కాల్పులలో [illegible] తప్పించుకొని పోయియుండెను. [illegible]

పాట్నా బాంబు కేసులో అరెస్టులు

పాట్నాలో [illegible] పోలీసులు [illegible] అరెస్టు [illegible]

ఎఱ్ఱ చొక్కావాని అరెస్టు

[illegible] ఎఱ్ఱచొక్కా [illegible] పోలీసులు [illegible] అరెస్టు [illegible]

పోలీసు ఇన్స్పెక్టరు గుండెలో గుండు

[illegible] స్త్రీ [illegible] పోలీసులు [illegible] ఇన్స్పెక్టరు [illegible] పోలీసు [illegible] గుండు [illegible]

[illegible] పోలీసు [illegible] అరెస్టు [illegible] పారిపోయెను.

మరికొన్ని బాంబులు

[illegible] బాంబు [illegible] పోలీసు [illegible] బాంబు [illegible]

[illegible] పోలీసులు [illegible] ఎవరును అరెస్టు చేయబడలేదు.

'ఎఱ్ఱ చొక్కాల' వారు

[illegible] పోలీసు [illegible] "ఎఱ్ఱ చొక్కాల" [illegible] అరెస్టయిన [illegible]

నిషిద్ధ గ్రంథములు

[illegible] గ్రంథము [illegible] ప్రకటించి యున్నారు. [illegible] నిషేధింప బడినది.

కార్యక్రమము

1. [illegible]
2. [illegible]
3. [illegible]
4. విచారణగ (గోలకొండ పత్రిక [illegible]) [illegible]

ప్రకటన

మా పత్రికకు క్రింద దెలిపిన స్థలములలో విలేఖకులు కావలెను:—

మహబూబునగరు	గద్వాల
వరంగల్లు	అమరచింత
కరీంనగరము	వనపర్తి
మెదకు	కొల్లాపురము

వివరములకు వ్రాసి తెలిసికొనగోరెదము.

సంపాదకుడు

గోలకొండ పత్రిక
శ్రీముఖనామ సం॥ జ్యేష్ఠ శు॥ 3
శనివారము

ఆల్వారు విషయము



కొంత కాలమునుండి ఆల్వారు సంస్థానమునందు జరుగుచుండిన గడబిడలను గమనించుచుండిన వారికి ఆల్వారు మహారాజాగారి రాజ్యభ్రష్టతి ఆశ్చర్యము కలిగింపజాలదు. ఇది మియోల తిరుగుబాటు యొక్క ఫలమని ఊహింపవలసి యున్నది. ఈ తిరుగుబాటుకు నిజమైన కారణము లేవో ఇప్పటికిని ఖండితముగ తెలియుటలేదు. కాని జరిగిన దానినిబట్టి యూహింపవలసిన యెడల ఆల్వారు మహారాజాగారియెడ మియోలకు అనురాగము లేకుండుటయే కారణమై యుండవలెను. కొందరు బ్రిటిషుయిండియాలోని వారి ప్రేరేపణవలన మియోలు ఎదురు తిరిగిరనియు, ఆ తిరుగుబాటు వారి స్వీయ ద్వేషబుద్ధిచే గాదనియు తలచుచున్నారు.

మఱి ఇండియా ప్రభుత్వమువారి కిందుతో జోక్యమేమి? ఇదియు గూఢముగనే యున్నది. ఏ సంస్థానమందుగాని పాలనము చాల క్రూరముగ నున్నపుడు బ్రిటిషు సార్వభౌముని తరఫున ఇండియా ప్రభుత్వమువారు ఆ సంస్థానపాలనలో జోక్యము కల్పించుకొన వచ్చును. ప్రస్తుత మాల్వారు సంస్థానములో పరిపాలనము ఇండియా ప్రభుత్వమువారు జోక్యము కల్పించుకొని మహారాజాగారిని రాజ్యభ్రష్టుని చేయవలసినంత అన్యాయముగా నున్నదని మేము నమ్మజాలము. ఇండియా ప్రభుత్వము వారేర్పరచు విచారణసంఘము ఆల్వారు పరిపాలననుగూర్చి విచారణ సల్పుటకై [illegible] లేదా సంస్థానము వదలి రెండేండ్లవరకు బయట యుండినను యుండవలెను అని రాజపుత్ర సంస్థానములకు రాజప్రతినిధి గారి ఏజంటగు కర్నలు ఒగిల్విగారు ఆల్వారు మహారాజాగారికి తెల్పిరట. నిశ్చయమునకై [illegible] గంటల కాలము మాత్రమే యొసంగబడెను. మహారాజాగారు విస్మితులై రెండవ పక్షమును చేపట్టి [illegible]. ఆల్వారు విషయములో పార్లమెంటు కామన్సుసభలో వేయబడిన ప్రశ్నలకు ఇండియా కార్యదర్శియగు సర్ సేమ్యుయల్ హోరుగారు చెప్పిన జవాబుచూడ ఆల్వారు మహారాజాగారు రెండేండ్ల యనంతరము తిరిగి తమ సంస్థానమును చేరుకొని యథాపూర్వముగ పరిపాలింప గలరను ఆశకుకూడ అవకాశము కనబడుటలేదు. మహారాజాగారికి పునరధికారము నొసగి తిరిగి పరిపాలన చేయనిచ్చెదరా యను ప్రశ్నకు హోరుగారు "రెండేండ్లలో అట్టి ప్రశ్న ఉదయించినప్పుడు మేము దాని నాలోచించెదము" అని చెప్పిరి. నిజముగ ఆల్వారు సంస్థాన పాలనా లోపములే యింతటి కఠినమైన ఉత్తరువులకు కారణమగునో అనేక స్వదేశ సంస్థానములలోని ప్రజలు తమ ప్రభువుల గోల్పోవలసి వచ్చును; అట్లు కాళీయైన స్థానములు విదేశీయులకు లభించును. ఆల్వారు విషయమున జరిగిన చర్యనుజూచి ఖంగఢ సంస్థానపు ప్రజాకీయ మండలము ఆ సంస్థానములోకూడ రాజప్రతినిధిగారు జోక్యము కల్పించుకొనవలసినదని తంతివార్తమూలమున ప్రార్థించినారని తెలియుచున్నది.

సంస్థానాధిపతులఖర్చులు సాధారణముగా చాల విపరీతమైనవనుట సత్యమే. అఖర్చులు చాలవరకు తగ్గింపబడవలసి యున్నది. ప్రస్తుతము ఆల్వారు మహారాజాగారు లేనపుడు రాజ్యభారమంతయు వహింపబోవు వీలీ ప్రభువుగారు రాజ్యపాలనమందు అనేకవిధముల వ్యర్థ వ్యయమును కత్తిరించుటకు కంకణమును గట్టుకొని యున్నారని వినుచున్నాము. నిజమైన రాజ్యాభివృద్ధికి ఆటంకము కానివరకు విశేషమగు ఖర్చు కత్తిరింపబడవలసినదే. ఆల్వారు ప్రభువుగారి సొంతఖర్చు కూడ [illegible] లక్షలకు మధ్య నుంచునట్లు చేయబడెనట. ఈ మొత్తముకూడ గొప్పదే. ఇదే విధముగ ఇండియా ప్రభుత్వమువారు ప్రతి సంస్థానమునందును మొదటినుండి జాగ్రత్తగా గమనించుచు [illegible] దానిమూలపు [illegible] నిర్మూలించుచుండిన నాడైన వారి [illegible] ప్రశంసనీయమై యుండెడివి. [illegible] కొందరు వారితో ఏకీభవించుచున్నారు. [illegible] ఖేదించుచున్నారు.

ఇదంతయు ఎట్లున్నను ఒకటి రెండు విషయములు మాత్రము స్పష్టమైనవి. యావద్ధిందూ ప్రపంచము [illegible] సంస్థానాధిపతుల [illegible] ఆల్వారు మహారాజాగారి దురదృష్టమును జూచి విషాదభరితమగుచున్నదనుట సత్యము. మియోల గలభా జరుగుటయు దాని వెన్వెంటనే ఆల్వారు మహారాజాగారికి బలాత్కారపు [illegible] తెలిసికొని దుఃఖించని హిందువుండడు. ఆసంస్థానములో కొందరు తిరుగబడినంత మాత్రమున అట్టి పరిస్థితి సంభవించినదే! [illegible] సంస్థానము మునగతి ఏమియని సంస్థానాధిపతుల హృదయములు క్షోభించవచ్చును. దీనిని మనస్సులో నుంచుకొని సంస్థానాధిపతులు తమతమ రాజ్యములయందు ప్రజానురాగమును [illegible] ప్రజాభివృద్ధికి, ప్రజాసుఖమునకును విరుద్ధముగా కాకుండ వర్తించినచో తమ ప్రజలకు సంతోషము గల్గించుటయేగాక తాముకూడ సంతోషముగ నుండగలరు. [illegible] సంస్థానములను [illegible] పాలుచేయుట తప్ప మరేమియు లేదు.

—

బట్లరు దొరగారి మెత్తనిమాటలు

సామ్రాజ్యదినోత్సవ సందర్భమున ఇండియాకు సహాయకార్యదర్శియగు ఆర్. ఏ. బట్లరు దొరగారు బ్రిటిషువారి సామ్రాజ్యపాలనలోని సూత్రములలో నొకదాని గూఢార్థము వివరించిరి. ఆసూత్రమేదనగా, పరిపాలనయు వ్యాపారమును ఒక అధికారి వశమున నుండకూడదనునది. ఈ సూత్రమునుబట్టి ఇండియాయును లంకాద్వీపమున్ను ఒకరొకరి లాభమునకై ఏర్పాట్లుచేసుకొన విషయమున ప్రభుత్వమువారు అదరము చూపవని [illegible] చేయకూడదట. మఱియేమనగా సామ్రాజ్యమందుండువారిని బ్రిటిషువారి లాభమునకై పీడింపకూడదనియూట. సామ్రాజ్యమందలి తక్కిన భాగముకూడ మన తత్త్వనిశ్చయమును, మన ఆచారములను, మన ఆదర్శములను అవలంబించునట్లు చేయబడినదనియు, మనము మనవశమున నుంచబడినవారి మేలుకై పాటుబడవలెననియు బట్లరుగారు చెప్పిరి. ఈ సూత్రములను ఇండియా విషయమున పూర్తిగా అవలంబించిన యెడల తక్కిన సామ్రాజ్యభాగముతో పాటు ఇండియాకూడ మంచి స్వతంత్ర ప్రభుత్వమును స్థాపింపగలదని బట్లరుగారు నొక్కి వక్కాణించిరి.

ఈమాటలన్నియు మంచి మెత్తటి మాటలే. వాటి ననుసరించువారెవరు? ప్రస్తుతస్థితియెట్లున్నదనగా బ్రిటిషుదేశీయుల లాభార్థమై యిండియా యొక్క నష్టమునుకూడ తలపెట్టక ఏదో కార్యమును మొదటచేసి తర్వాత అవంతయు ఇండియా యొక్క మేలుకోసమేనని సమర్థించుచున్నారు. దీని కుదాహరణముగా ఇండియాలోనుండి బంగారు మెగుమతి యిండియా మేలుకోసమేనని ఇండియా కార్యదర్శియగు హోరుగారు చెప్పినమాటను జ్ఞప్తికి దెచ్చుకొనవచ్చును. ఇండియాయొక్క అభిప్రాయము మాత్రము ఇండియాలోని బంగారము తరుగుటచే రిజర్వు బ్యాంకు ఏర్పడుట కాటంకముగల్గుననియు, రిజర్వు బ్యాంకు ఏర్పడలేనందున [illegible], బాధ్యతాయుత ప్రభుత్వము ఇండియాకు ఒసగబడుటలో ఆలస్యము జరుగుననియు, యిండియా అచిరకాలముగా స్వాతంత్ర్యమనుభవించజాలక పోవుననియు అయియున్నది.

—

మహాత్ముని అవభృథోపవాసములు

మహాత్ముని [illegible] యిప్పటికే అనేకములైన ఉపహారములు వచ్చినవి. వాటిలో ఒకటి కవరులో పెట్టబడిన [illegible] తపాలా బిళ్లలు గలవు. ఆ బిళ్లలమ్మి వచ్చిన [illegible] దీక్షవిసర్జింపవలసినట్లు [illegible] బిళ్లలు పంపినవా[illegible] కోరిరి. ఇంతకన్నను ఎక్కువ పంపవలెనను శక్తిలేదాయెనని అతడు చింతించుచున్నాడు. [illegible] విశేషానంద ఇన్స్టిట్యూటుకు చెందిన హరిజన బాలుడు తేనెపంపెను. మహాత్ముడు ఉపవాసము ప్రారంభించుటకు ముందు ఒకహరిజన బాలునికి మాట యిచ్చినందుకే [illegible] తేనెను [illegible].

—

పండిత్ కేశవరావు ప్రశంస

బ్రహ్మశ్రీ వార్షిక వర్ధంత్యుత్సవము

[illegible]

మహనీయులు మొదలైనట్టి సారంభించుటకు ... ప్రయ త్నించుచుండిరి. హైదరాబాదు రాష్ట్రమునందు జరిగిన రెండు సంఘసంస్కారణ మహాసభలలో వీరు తమ ... [illegible]

[illegible] ... కాలమును ... శ్రేయోభివృద్ధులను గూర్చి కృషి సలిపిరి.

బందిపోటు

కొందరు బందిపోటు దొంగలు ... [illegible] ... బందిపోటు గాండ్రను ... పోలీసులకు పట్టుకనిరి.

[illegible] ... (సి. ఐ. డి.) ... [illegible]

[illegible] ... కొంద రు ... [illegible]

ప్రకటన

రెడ్డివిద్యార్థులకు తెలియజేయునది యేమనగా రెడ్డివిద్యార్థి గృహములో స్కాలర్ షిప్పులు పొందుటకు 15 అమర్దాదు 43 ఫ. లోపల తమ దరఖాస్తులను సెక్రెటరీగారికి పంపవలెను. అటు తర్వాత వచ్చిన దరఖాస్తులు మంజూరి కానేరవు. 15 అమర్దాదు దినసమున మిటింగులు ... స్కాలర్ షిప్పులు యివ్వబడును. దరఖాస్తులు పంపువారు వారి బీదత్వము, చదివి తరగతి, వయస్సు, మరియు ముఖ్య ... దరఖాస్తులతో సహా పంపవలెను. అసంపూర్తి దరఖాస్తులు మంజూరి కానేరవు.

14—8—43

ఇట్లు

సెక్రెటరి, రెడ్డిహాస్టల్.

స్థానిక వార్తలు

జాదగాంధ్ర ... [illegible]

[illegible]

[illegible]

[illegible]

సిలోను ఖైదీలకు గౌండ్ల సంకెళ్లు

ఈమధ్య సిలోనులో మహాలో చెఱసాలలో గలభాలు జరిగియుండెను. ఆగలభాలకు కారకులైనవారు అందుచేసినట్టి ఉదుపుగల సంకెళ్లు కాళ్లకు తగిలించుకొని ఒక నెలవరకు తిరుగుచుండవలెనని ఉత్తరువాయబడినదా యనియు, అట్టిశిక్షలను మానవలసినదిగను ఖైదీలు తమశిక్షను తక్కువ చేయించుకొనుచున్న వారికి ప్రోత్సాహము కలిగింపవలసినదిగను సిలోను ప్రభుత్వమువారికి చెప్పవలెరాయనియు మూర్తి జోన్సుగా రు శాసనసభలో ప్రశ్నించిరి. అందుకు కర్నలుగారు ఆవిషయమై ఏమియు తెలుపబడలేదనియు, ఆవిషయము సంతయు తెల్పవలసినదిగ ప్రభుత్వమువారిని కోరెదననియు, నెలకుపైగా శిక్షనుభవించు ఖైదీలకు శిక్షాకాలము తగ్గింపజేసికొనుటకు అవకాశమీయవలెనని సిలోను కమిటీవారు గావించిన సిఫారసున్నను సేటుకొన్నిలు ఒప్పుకున్నది లేనిది తనకు తెలియదనియు, జవాబిచ్చిరి. అటువంటి శిక్ష సిలోనులో నూనిపేయబడునట్లు చూడగలరాయని జోన్సుగారడుగ కర్నలుగారు విషయము తెలిసి కొనుటకు ముందు జవాబు కష్టమనియు అదియుగాక ఆవిషయము సేటుకౌన్సిలుకు సంబంధించినదిగదా అనియు చెప్పిరి.

ఆటోపముల వదలుడు

ధనమంతయు దేశాభివృద్ధి కవసరము

ఆఫ్ఘను పార్లమెంటుకు నాదిర్షాగారి హెచ్చరిక

మే ౨౨ వ తేదినాడు మహావైభవముతో జరిగియున్న ఆఫ్ఘను పార్లమెంటు మూడవసమావేశమందు నాదిర్షా ప్రభువుగా రుపన్యసించిరి. జరిగిన రెండుసంవత్సరములో చేయబడిన పనినంతయు విమర్శించి, డబ్బు ఏమాత్రము చిక్కని అతికష్ట పరిస్థితులలో ప్రభుత్వశాఖలు గట్టని ర్మాణ కార్యక్రమమును సాగింపగల్గినందుకు మనము గర్వింపదగియున్నది అని చెప్పిరి

ప్రస్తుతము ఆఫ్ఘనిస్థానమునకును చుట్టుప్రక్కల రాజ్యములకును మైత్రియున్నందుకు సంతోషమును దెల్పుచు, అందువల్ల తమరాజ్యములో అన్ని విధముల శాంతియు అభివృద్ధియు సమకూరెననియు, శాసనసభా సభ్యులు వాటిని కాపాడుటకొరకు తమ శక్తికొలది యత్నింపవలె ననియు జెప్పిరి. సభ్యులు తమ తమ జిల్లాలలో విద్యను, వాణిజ్యమును, పరిశ్రమలను, వ్యవసాయమును ప్రజలకు అభిమతమైన వానినిగా జేయవలసినదని చెప్పిరి. వారు అనవసరముగు ఆటోపములను వదలవలెననియు, దేశముయొక్క ద్రవ్యమంతయు దాని అభివృద్ధికివాల అవసరమనియు ప్రభువుగారు హెచ్చరించిరి.

ప్రభుత్వము తప్పుకంటె అస్పృశ్యత పెద్దది

మహాత్ముని శాసనోల్లంఘనము వదలి హరిజనోద్యమము చేపట్టుటకు కారణము

మహాదేవ దేశాయిగారి ఉపన్యాసము

అహమ్మదాబాదులో నొక హరిజన సభలో ఉపన్యసించుచు మహాదేవదేశాయిగారు మహాత్ముడు వెళకుండు నిద్రించుచున్న ఆత్మలను లేపుటకై తపస్సుచేయు చున్నారని వర్ణించెను. మహాత్ముడు శాసనోల్లంఘనమును వదలి హరిజనోద్యమము చేపట్టవలెను అను విషయమున కొందరికి సందేహముకలదు. మహాత్ముడు పోరుసలిపిన ప్రభుత్వము యొక్క తప్పుకంటె అంటరాని తనము నకు సంబంధించిన దోషముపెద్దది. దక్షిణ హిందూ దేశములో నాయరులనువారు కలరు. వారు అంటరాని జాతివారిలోని స్త్రీలను వస్త్రముల ధరింపనీయరు. రాజపుత్రస్థానమందు అస్పృశ్యులు నీరు దొరకుట కష్టమైనందువలన వారిలో అనేకులు చనిపోయిరి. తమయాశ్రమమందె అనేకసారులు వారికి రోతకలిగించినవి ఈ ఉపవాసము మహాత్మునికి కడపటిదిగాదు. ఇదిమొదలు మాత్రమే ఇంతకంటె భీకరమైన మఱియొ ఉపవాసమునకు వారు పూనగలరో ఎవరికెరుక? అని దేశాయిగారు చెప్పిరి.

"వశీకర లేహ్యమా?"

వారకాంతలకైనలొంగదీయును.



అరగంటలో వీర్యమును గట్టిపరచును సింహముతో పోరాడుదునన్న బలమొసంగును. రక్తమును శుభ్రపరచును. పురుషులకును ఉల్లాసమును కలిగించును. సుఖజాడ్యములు చేరనీయక అటంకపరచును. మహారణ్యములలో నివసించు యోగీశ్వరులచే గ్రహింపబడిన చిన్నచిటిక హిమాలయ పర్వతవనమూలికలు, అంబరు, శిలాజిత్తు, కస్తూరి, బంగారం మొదలగు అనేక వస్తువులచే సిద్ధపరిచితిమి. రసవిషగంధకాదులు చేరియుండలేదు. ప్రాణమునకు రక్తమేఆధారము. అదిచెడిన అనేకరోగములకు తావిచ్చును స్త్రీపురుషులువాడి, దీనిలోనున్న మహాప్రధానమును గనరంతురుకాక. ఎక్కువగా వర్ణించుట అనవసరము. గుణములేదన్న వారిడబ్బు వాపసుచేతుము, క్యాట్లాగు ఇనాం. ౨౦ రోజులకు తు ౫౦ లు డబ్బి రు ౩ లు: పథ్యములేదు. ౨ డబ్బీలకైన పోస్టేజి ఉచితము. సెగరోగమునకు జర్మనటాబ్యులు, ౩౦ రూ ౨-౮-౦ ఏనాటిరోగమైన బాగుపడును.

డాక్టరు ఏ. ఎస్. మూర్తి అండుకో, చికాకోల్, (గంజాంజిల్లా)

దిగంబర యోగీ మహాత్మునిచే కనిపెట్టబడినది !!!

బాలేయులకు మంచితరుణము !

మించిన విచారించకపోరు !!

లోకప్రఖ్యాతివడసిన బంగారు మంత్రకవచములు.

భూమండలమున యెందరో మహాపురుషులు కలరని నిర్ధారణకు మాకవచము నిదర్శనముగా దిగంబర యోగిపుంగవుని మహామంత్రములచె యెవరి కోరికలు కొనసాగవు? సందేహమున్నవారికి యీసమయము దాటపోయినపుడు విచారించుట వింతగాదు బ్రహ్మరాక్షసులు శాకినీ ఢాకినీ, బాలాగ్రహములు ఈకవచము ధరించిన పారిపోవును. గొడ్డురాండ్రకు సంతానమును బీదలకు ధనమును నిరుద్యోగులకు ఉద్యోగములు విద్యార్థులకు తెలివితేటలును, విటకాండ్రకు వశీకరణమును, వేశ్యలకు నారోగ్యమును రాజులకు జయము అనారోగ్యులకు నారోగ్యమును చేకూర్చుటకు సందేహింప నవసరములేదు. కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును వేలకొలది యోగ్యతాపత్రములు మావద్దకలవు ప్రదర్శించుటకు మానవులలో యెట్టిశక్తి యైనను గలదని పురాణములు శోధించువారి తెలియకపోదు త్రిశంకుని విశ్వామిత్రుడు మహామంత్రశక్తిచే స్వర్గమునకు బంపకలిగెను. విశ్వామిత్రుడు మానవుడని యెల్లరెరింగిన విషయమే యీసమయము మించిపోయినచో దొరుకుట అసాధ్యము

మేలు బంగారు హనుమాన్ కవచము ఖరీదు రూ ౧—౦—౦ ఇండిది ౩—౦—

డిటో రాగిది ౨—౮—౦

ప్రత్యేక కామకవచము (స్పెషల్) బంగారుది స్పెషలుధరము ౮—౦—౦

పండిట్ ఆర్యవైద్యాశ్రమము, నాగావళీవద్ద

చికాకోల్ సిటీ (గంజాం జిల్లా)

ఇండియాకు మంచిది

బంగారు ఎగుమతి

కామన్సులో ... గారిమాట

ఫిబ్రవరి ... ఇన్డియన్ చెంబర్సువారు బంగారు ఎగుమతులు నిషేధింప వలెనని అడిగి నందుకు ఇండియా ప్రభుత్వమువారేమి చర్యదీసి కొనబోవుచున్నారు అని డేవిడ్ గ్రెన్‌ఫెల్ గారు కామన్సు సభలో అడిగిరి. అందుకు హోరుగారు "దాచిపెట్టుకొన్న బంగారమును ఎగుమతి జేయుటయు, దానికు సాహాయకు ముడిబెట్టుటయు ఇండియాకు చాలా అనుకూలమైనదని నాకు సంతృప్తి గల్గినది. ఇండియా ప్రభుత్వమువారికిని సంతృప్తిగల్గినట్లు నా విశ్వాసము." అని జవాబిచ్చిరి. ఈ మొత్తములు కేవలము హస్తాంతరమవలెనని మీరు తలచరా? అని గ్రెన్‌ఫెల్ గారడుగ, హోరుగారు "మొత్తముమీద బంగారపు ఎగుమతి ఇండియాకు ప్రపంచమునకు కూడ చాలా అనుకూలమైనదని నేను తలచెదను" అనిరి. ఇప్పటికే నాల్గవపాలు బంగారు ఎగుమతి చేయబడినదికదా యని గ్రెన్‌ఫెల్ గారడిగిరి. అందుకు హోరుగారిట్లనిరి. "ఒకవేళ అది వాస్తవమైనను అది విచారకరమైనదని చెప్పరాదు. ఇండియాలోని బంగారము ఎంతైనది ఎవరుగాని లెక్కవేసి యుండలేదు.

ఇండియాలో ౫ వేల లక్షల పౌనలకును పదివేల లక్షల పౌనులకును మధ్య బంగారమున్నదని నేమ్యుయేలుగారును, పౌనుతో ముడిపెట్టుట వలన బయటిదేశముల కీయవలసిన బాకీలభారమును హెచ్చింపక యిండియాలో ధరలుమాత్రము హెచ్చుటచే అంతయు మేలేనని మోల్సను గారును సూచించిరి. కాని జవాబు ఈయబడలేదు.

కామన్సులో ఇతర యిండియా సంగతులు

ఇండియన్ ఫామిలీ అండు పెన్షన్ ఫండు'లకు చందాలు చెల్లించువారికి పలువిధముల తైన ఫండు లను ఇండియా ప్రభుత్వము వారి లెక్కనుండి తొలగించి స్టర్లింగు సెక్యూరిటీల రూపమున దాచుట యిష్టమేనాఅని వారిని అడిగిన దెందుకు అని ఒకరడుగగా హోరుగారు యిట్లు చెప్పిరి

పెన్షన్ ఫండులు ఇండియాలో పనిచేయువారి చందాలచే ఏర్పడబడినవి అందువల్ల అవి చందాదారుల సొత్తు ఇదివరకే పలుమారులు ఆ ఫండులను స్టర్లింగు సెక్యూరిటీల రూపమున దాచి పెట్టుటకు కోరియుండిరి ఇప్పుడందుకు తగిన సమయముగనుక చందాదారులు అనేకులు అందుకు ఒప్పుకొందురా అని అడుగబడెను

[illegible]మ యొకరు ఇండియాలో బ్రిటిషు అధికారుల పెన్షను లిమావేయు కంపెనీలు లేవందువ ప్రభుత్వమువారే అవనిచేయగలరా అని అడుగగా ... మగారు అది సాధ్యముకాదనిరి

భూమిశిస్తులను ఎగవేయుట

పూర్లాసంస్థానమందు చిక్కు

(అ. ప్రె) పెషావరు, మే ౨౬:—

హజారాజిల్లాయొక్క సరిహద్దులలో 'అంబు' అను చోటినానుకొనియుండు పూర్లాయనబడు సంస్థానములో రైతులు భూమిశిస్తును కట్ట నిరాకరించిరని తెలియుచున్నది. ఖానుగారు కోరగా వారి రక్షణార్థమును హజారా డిప్యూటీకమిషనరుగారు 'ఫ్రంటియరుకాన్‌స్టాబ్యులరీ' యొక్క ఒక ప్లేటూనును పంపిరట.

పటేలు, బోసుల ఆరోగ్యము కొంత వృద్ధి

కాంగ్రెసుమాన్ను విషయమై వారి ఆలోచన

వి. జె. పటేలుగారింకను వియన్నాకు బయటనొక శానిటోరియములో నున్నారు. వారి ఆరోగ్యము కొంచెము వృద్ధిజెందినట్లు వార్తాపత్రికలు తెల్పుచున్నారు. అయినను నరముల శ్రమనైన గుండెజబ్బునవల్లను వారికింకయు విశ్రాంతి అవసరమగుచున్నారు. మోటారుకారులో కొంత మూరు ప్రయాణములతో వారలసిపోయిరట.

సుభాసుబోసుగారు హోటేలుప్రాన్సులో నున్నారు. వారికి అంతర్గతముగ బాధయున్నను మునుపటికంటె వారిస్థితి బాగున్నది. బోసుగారు వియన్నా మునిసిపాలిటీవారు అవలంబించు పద్ధతులనన్నిటిని పరిశీలించుచున్నారు. తాము ... ర్పకున్నదానిని యిండియాలో అవలంబింపవలెనని వారితలంపు.

బోసు, పటేలుగార్లు అనేకపర్యాయములు కలసి కాంగ్రెసును పూర్తిగా మార్చుటయా లేక కాంగ్రెసునుండియే మరియొక రాజకీయపక్షమును లేవదీయుటయా అను విషయమై చర్చించినారు. రెండవపక్షము కొంచెము నెమ్మదిదైనదనియు, లోకీడైహార్డులకు అదే మంచిదనియు వారు తలంచుచున్నారు.

G No N 45

Reg No. M. 418

STAMP

Printed and published for ... Bala krishna Reddy at the Golkonda power Press, Hyderabad Editor K. Bala krishna Reddy